క్లుప్తంగా

నాయకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మధిర: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలతోపాటు యువతను రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్(ఎల్‌డీఎం) లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. పార్టీ స్థానిక కార్యాలయంలో మంగళవారం పార్టీ మధిర నియోజకవర్గం లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్ కమిటీల ఏర్పాటు, సమావేశం నిర్వహించారు. ఎల్డీఎం మధిర నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్డే నారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాందాస్ నాయక్, మిరియాల రమణగుప్త, సూరంశెట్టి కిషోర్, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, గాలి దుర్గారావు, శీలం ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మి, దారా బాలరాజు, బాణావత్ వెంకటరమణ నాయక్, గద్దల లాలయ్య, పగిడిపల్లి డేవిడ్, వెంకటేశ్వర రెడ్డి, బుచ్చిరామయ్య, జహంగీర్, విజయ్ కుమార్, వంశీ, బాబు, రాజేంద్ర పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం

వైరా: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం ఉధృతం చేస్తామని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య అన్నారు. మంగళవారం వైరాలోని విక్రమ్ భవన్‌లో సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్రాలు కార్మిక వర్గాలను నిలువు దోపిడీ చేస్తున్నాయన్నారు. అశోక్, శ్రీనివాస్, ఎస్‌కే.లాల్‌మియా, పుల్లారావు, పుల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, సామగ్రి పంపిణీ

వేంసూరు: ఆంధ్రప్రదేశ్ చింతలపూడి గోలిని తిన్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ రెడ్డి వితరణగా అందించిన నోట్ పుస్తకాలను మండల పరిధిలోని భరణిపాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం అందజేశారు. సర్పంచ్ మందపాటి సునీత వెంకటరెడ్డి, హెచ్ఎం రత్నంరాజు, గోలి చంద్రశేఖర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, నాగప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్లూరు: పట్టణానికి చెందిన గుండపనేని శ్రావ్య తన పుట్టిన రోజు సందర్భంగా తనకు వచ్చిన స్టైఫండ్ రూ. 10 వేలతో బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టేషనరీ సామగ్రి అందజేసింది. స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ దామోదర ప్రసాద్ నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. హెచ్ఎం నున్నా కృష్ణయ్య మనుమడు విద్యాన్ జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ పుస్తకాలను, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు వాసిరెడ్డి నాగపద్మ, ఉపాధ్యాయులు రాములు నాయక్, బి రాంబాబు, బాలయేసు, షహనాజ్ పాల్గొన్నారు.

వైరారూరల్: మండలంలోని స్నానాల లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఎంపీడీఓ కె. శ్రీదేవి నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీఓను సన్మానించారు. ఎంపీఓ జ్యోత్స్నదేవి, సర్పంచ్ అమ్మిక రామారావు, ఉపసర్పంచ్ మల్లు రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఆర్. భారతి, విద్యాకమిటీ చైర్మన్ బొల్లం శ్రీను, కరీం, వెంకటేశ్వర్లు, దివ్య పాల్గొన్నారు.

వేధింపుల కేసు నమోదు

ఏన్కూరు: తన భర్త మరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని, తనని వేధింపులకు గురిచేస్తునాడని ఓ మహిళ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేసింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తిమ్మారావుపేటకు చెందిన లావణ్యకు కామేపల్లి మండలం జాస్తిపల్లి చెందిన ఎస్.అజిత్‌తో 2012లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు కాగా కొంతకాలం నుండి అజిత్ వేరే మహిళతో సంబంధం పెట్టుకొని లావణ్యను వేధిస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు హెడ్ కానిస్టేబుల్ కొండయ్య తెలిపారు.

'వంగవీటి' జయంతి

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని రింగ్‌సెంటర్‌లో మంగళవారం వంగవీటి మోహన్‌రంగా జయంతి సందర్భంగా రంగా చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు సూరంశెట్టి భాస్కరరావు, ప్రవీణ్‌కుమార్, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, భార్గవ్, చంద్రమౌళేశ్వరరావు, నాగేశ్వరరావు, రాము, తిరుపతిరావు, శివ, మురార్జీ, నాగబాబు పాల్గొన్నారు.

ఆర్వోబీకి మరమ్మతు

బోనకల్: మండల కేంద్రంలోని ఆర్వోబీకి రెయిలింగ్ వద్ద గుంతలు ఏర్పడటంతో మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ తన సొంత ఖర్చులతో మంగళవారం బ్రిడ్జికి మరమ్మతులు చేయించారు. ఈ మేరకు గ్రామస్తులు, వాహనదారులు కొండాను అభినందించారు.

ఎమ్మెల్సీకి వినతి

ఏన్కూరు: మండల కేంద్రంలోని చెరువుకట్ట బజార్ నుంచి గోపాలపేట వరకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరుతు ఎమ్మెల్సీ తాత మధుకు గ్రామానికి చెందిన రైతులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని, ప్రస్తుతం గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

సౌకర్యాల ఒ(బ)డిలో..



రావినూతల ఉన్నత పాఠశాల

అన్ని వసతులతో రావినూతల ప్రభుత్వ పాఠశాల

- అటు దాతలు.. ఇటు ప్రభుత్వం చేయూత
- పచ్చదనంతో ఆహ్లాదంగా ఆవరణ
- ఫలితాల్లో సైతం ముందంజ

బోనకల్: మండలంలోని రావినూతల ప్రభుత్వ పాఠశాల సౌకర్యాల విషయంలో ప్రైవేట్ స్కూళ్లతో పోటీ పడుతోంది. అటు ప్రభుత్వం మన ఊరు – మన బడి ద్వారా నిధులు కేటాయిస్తుండగా.. మరోపక్క దాతలు విరివిగా విరాళాలు ఇస్తుండడంతో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలన్నీ సమకూరుతున్నాయి. ఇవేకాక పదో తరగతి ఫలితాల్లోనూ ముందంజలో నిలుస్తుండటం విశేషం. పాఠశాలలో 6 నుండి 10 వ తరగతి వరకు 200 మంది విద్యార్థులకు పైగా తెలుగు, ఇంగ్లిష్ మీడియాల్లో చదువుతున్నారు. గ్రామానికి చెందిన కొమ్మినేని నర్సయ్య–పార్వతమ్మ దంపతులు ప్రాథమిక, ఉన్నత పాఠశాల భవనాలకు స్థలమే కాక పాఠశాల ప్రధాన రహదారి పక్కన రెండు ఎకరాల ఖరీదైన స్థలాన్ని వితరణగా అందజేశారు. ఆ తర్వాత దాతల సహకారంతో మరో రెండు ఎకరాలను కొనుగోలు చేయడంతో విశాలమైన ఆట స్థలంతో పాటు పాఠశాల మొత్తం పల్లె ప్రకృతి వనంలో భాగంగా నాటిన మొక్కలతో పచ్చదనంతో పరిఢవిల్లుతోంది. 1980లో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేశారు. ఈక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసి ఉన్నత పాఠశాల అనుమతులు సాధించి.. విద్యార్థులకు మెరుగైన బోధన అందేలా చూస్తున్నారు.

విరాళాల వెల్లువ..

కొమ్మినేని నర్సయ్య, పార్వతమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులతో పాటు తేళ్ల సుకుమోటో ఫౌండేషన్ వారు పాఠశాల అభివృద్ధికి ఇప్పటి వరకు రూ.కోటి మేర విరాళంగా అందించారు. 2001లో రూ.2 లక్షలతో 60 డెస్క్ బల్లలను 12 టేబుళ్లు, బీరువాలు అందించారు. 2002లో రూ.3.60 లక్షలతో పాఠశాల అదనపు గది నిర్మించారు. 2006లో రూ.14 లక్షలతో మరో మూడు అదనపు తరగతి గదులను నిర్మించారు. ఇంకా రూ.1.75 లక్షలతో 56 డెస్క్ బల్లలను సమకూర్చగా.. బాలికల కోసం టాయిలెట్ల నిర్మాణం చేపట్టారు. తాగునీటి సదుపాయం కోసం రూ 1.50లక్షలతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, 2015లో గ్రంథాలయంలో 500 పుస్తకాలను వితరణగా అందజేశారు. ప్రధాన గేటుకు రూ.1.50 లక్షలు, 2018లో కంప్యూటర్ ల్యాబ్, ఫర్నీచర్ కోసం రూ.4.19 లక్షలు, 2019లో సైన్స్ ల్యాబ్, గ్రంథాలయ గది, ప్రహరీ నిర్మాణానికి గోడ కొమ్మినేని నర్సయ్య కుమారుడు ప్రొఫెసర్ రామయ్య పేరుతో రూ.21 లక్షలు, తేళ్ల సుకుమోటో ఫౌండేషన్ ఆధ్వర్యాన విజయ్‌కుమార్ రూ.1.50 అందించాడు. ఇంకా ఊటుకూరు కనకమ్మ, రాధాకృష్ణ జ్ఞాపకార్థం శాశ్వత నిధి కింద రూ.లక్ష అందించగా, చెన్నా లక్ష్మీనర్సింహారావు రూ.రూ 2 లక్షలతో కళావేదిక నిర్మించాడు. ఇలా అనేక మంది దాతలు విరాళాలు అందించడంతో పాఠశాల సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. తాజాగా మన ఊరు–మన బడి కింద నిధులు మంజూరు కావడంతో మరికొన్ని మౌలిక వసతులు కల్పించారు. కాగా, గత ఏడాది ఇక్కడ చదువుతున్న పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల ప్రథమ స్థానంలో నిలిచారు.



గ్రంథాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు



కళావేదిక..



విరాళాలు అందజేసిన దాతలు

అంతా సహకరిస్తున్నారు..



పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిది. పాఠశాల అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రూ.కోటి విరాళాన్ని అందజేశారు. తద్వారా విద్యార్థులకు అన్ని వసతులు సమకూరాయి. దీంతో చక్కగా చదువుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.

– ఇందిరాజ్యోతి, ఎంఈఓ, హెచ్ఎం

దాతల చేయూత.. ప్రభుత్వ సహకారం



గ్రామస్తులు, దాతల సహకారంతో అన్ని వసతులు సమకూరాయి. ఇప్పటికీ దాతలు విరాళాలు అందజేస్తున్నారు. మరోపక్క మన ఊరు – మన బడి ద్వారా ప్రభుత్వం కేటాయించిన నిధులతో మిగిలిన సదుపాయాలను సమకూర్చుకుంటున్నాం

– కొమ్మినేని ఉపేందర్, సర్పంచ్

సత్తుపల్లిలో కలెక్టర్, ఎమ్మెల్యే పర్యటన



అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సండ్ర, నాయకులు

సత్తుపల్లి: పట్టణంలో కలెక్టర్ వీ.పీ.గౌతమ్ మంగళవారం పర్యటించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి పలు అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు ప్రతిపాదనల స్థలాల వివరాలు ఆరా తీశారు. ఈ పర్యటనలో జిల్లా అటవీ శాఖాధికారి సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్ కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వంద పడకల ప్రభుత్వాస్పత్రి భవనం నిర్మిస్తున్న స్థలానికి ఆనుకుని ఉన్న అటవీ భూమిని కేటాయిస్తే నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు అవకాశముందని చెప్పారు. అలాగే, సత్తుపల్లి మండలం బుగ్గపాడు–అన్నపురెడ్డిపల్లి రోడ్డులో 25 కి.మీ. మేర విద్యుత్ స్తంభాల ఏర్పాటు, ద్వారకాపురికాలనీ, విరాట్‌నగర్, గాంధీనగర్‌ల్లో నివాసాలకు ఆనుకొని ఉన్న జామాయిల్ చెట్ల తొలగింపు, పాత ఎన్టీఆర్ కాలువ భూమిని ఇరిగేషన్ శాఖకు అప్పగిస్తే మినీ స్టేడియం నిర్మాణానికి అనువుగా ఉంటుందని చెప్పారు. ఆతరావత అర్బన్‌పార్కులోని జాన్‌పాడ్ దర్గాను పరిశీలించారు. తొలుత కలెక్టర్ గౌతమ్ పట్టణంలోని జలగం నగర్, విరాట్‌నగర్, జవహర్‌నగర్‌ల్లో జీఓ 59 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి సకాలంలో ఫీజు చెల్లించాలని అవగాహన కల్పించారు. ఐటీడీఏ పీఓ పోట్రు గౌతమ్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎఫ్‌డీఓ మంజుల, ఆర్డీఓ సూర్యనారాయణ పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజుకు నివాళి..

సత్తుపల్లిటౌన్: మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌తో పాటు కొత్తూరు ఉమామహేశ్వరరావు, వనమా వాసు, ఎస్‌కే.రఫీ, కొడిమెళ అప్పారావు పాల్గొన్నారు.

'పోడు' కల నెరవేర్చిన సీఎం కేసీఆర్



పోడు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్, ఎమ్మెల్సీ మధుసూదన్

కొణిజర్ల: దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని పోడు భూములకు హక్కు పత్రాలు అందజేసి సీఎం కేసీఆర్ పోడు సాగుదారుల కలలు నిజం చేశారని ఎమ్మెల్యే రాములునాయక్, ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. మండలంలోని పోడు సాగుదారులకు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తీగల బంజర సమీపంలోని డీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... మండలంలో 1,278 మంది రైతులకు సుమారు 6 వేల ఎకరాల భూమికి సంబంధించిన పోడు సాగు పట్టాలు అందజేశామన్నారు. మండలంలో పోడు సర్వే సమర్థవంతంగా నిర్వహించిన ఎంపీడీఓ ఆర్.రమాదేవి, తహసీల్దార్ డి సైదులును అభినందించారు. ఈమేరకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోట్ల కవిత, ఎంపీడీఓ ఆర్.రమాదేవి, తహసీల్దార్ సైదులు, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పోడు సాగుదారులు పాల్గొన్నారు.

'బీజేపీ విధానాలు దేశానికే ప్రమాదం'



కారేపల్లి: మాట్లాడుతున్న నాగేశ్వరరావు

కారేపల్లి: దేశంలో బీజేపీ నియంతృత్వ విధానాలు, మతతత్వ పోకడలు దేశానికి తీవ్ర ప్రమాదకరంగా మారాయని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. మండలంలోని మాణిక్యారంలో మంగళవారం రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పథకాలను ప్రవేశపెడుతున్న, వాటి అమలులో అనేక లోపాలు కనిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు కొండె బోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.నరేంద్ర, సర్పంచ్ బానోత్ భస్సిలాల్, నాయకులు వజ్జా రామారావు, కరపటి సీతారాములు, పండగ కొండయ్య, దాసరి మల్లయ్య, పొడుగు పెంటయ్య, ఎరిపోతు భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైరారూరల్: మతోన్మాద, కార్పొరేట్ శక్తుల నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. మండలంలోని రెబ్బవరం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధమాన రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తోట నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ తరగతుల్లో తూము సుధాకర్, బాజోజు రమణ, బాణాల శ్రీనివాసరావు, కిలారు శ్రీనివాసరావు, బాబురావు, నల్లమోతు వెంకటనారాయణ, వనమా చిన్న సత్యనారాయణ, నాగరాజు, శీలం వెంకటరెడ్డి, జయరాజు, షేక్. జానీమియా పాల్గొన్నారు.

ప్రతీ నెల 1నే పింఛన్లు అందించాలి



మధిర: వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



వైరాలో..

వైరా: రిటైర్డు ఉద్యోగులు, పింఛన్‌దారులకు ప్రతీ నెలా 1 వ తేదీనే పింఛన్ ఖాతాల్లో జమచేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ట్రెజరీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం వైరా డివిజన్ అధ్యక్షుడు సామినేని వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జునరావు మాట్లాడారు. అనంతరం ఎస్‌టీఓ వేలాద్రికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బాబూరావు, రవికుమార్, వీరబాబు, కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

మధిర: నూతన పీఆర్‌సీ కమిషన్‌ని నియమించి వెంటనే ఐఆర్‌ని ప్రకటించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి మల్లిఖార్జునరావు డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మధిర ఎస్‌టీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్యాణం నాగేశ్వరరావు, ఎం వీరబాబు, ఎస్ నాగేశ్వరరావు, మధు, మీరాఖాన్, ఆంజనేయులు, ఆశీర్వాదం, భాస్కర్‌రావు, మురహరిరావు, గౌసుద్దీన్, ధనలక్ష్మి, జ్యోతి, పద్మావతి, సుబ్బరాజు, పున్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నివాళి..

మధిర: మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా స్థానిక బీజేపీ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అదే విధంగా స్వామి వివేకానంద, దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, దంతివాడ అప్పలాచారి, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, మర్సకట్ల స్వర్ణాకర్, మోహన్‌రావు, కుక్కల రాము, ఖాజామియాపాల్గొన్నారు.

చింతకాని: మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో బీజేపీ యువమోర్చా మండల కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మోర్చా మండలాధ్యక్షుడు కొండా గోపీ, ప్రధాన కార్యదర్శులు సత్తెనపల్లి గోపీ, సత్యమూర్తి, నాయకులు కృష్ణ, ఖాసీం, శివ, రాజేష్, వినోద్, పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు..

మధిర: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా మంగళవారం మధిర పట్టణంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా చారుగుండ్ల నరసింహమూర్తి, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా డోకుపర్తి సత్యంబాబు ఎంపికైన సందర్భంగా సన్మానించారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వనమా వేణుగోపాలరావు, నాయకులు ఇరుకుళ్ల లక్ష్మీనరసింహారావు, మిరియాల రమణ గుప్తా, మాధవరపు నాగేశ్వరరావు, గొండేల ముత్తయ్య పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలలకు ఎంపిక

సత్తుపల్లిరూరల్/ ఎర్రుపాలెం: క్రీడా పాఠశాలల్లో 4, 5 తరగతులల ప్రవేశాలకు బాల బాలికలకు బుధవారం సత్తుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో, ఎర్రుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎంపిక నిర్వహిస్తున్నట్టు సత్తుపల్లి, ఎర్రుపాలెం ఎంఈఓలు బి.రాములు, వై.ప్రభాకర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్‌తో హాజరు కావాలని, ప్రతీ స్కూల్ నుంచి ముగ్గురు బాలురు, ముగ్గురు బాలికలు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

కొణిజర్ల/ చింతకాని: క్రీడా పాఠశాల ఎంపికలు కొణిజర్ల మండలంలోని తనికెళ్ల మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో, చింతకాని ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహిస్తున్నట్టు కొణిజర్ల, చింతకాని ఎంఈఓ మోదుగు శ్యాంసన్ తెలిపారు.

రేపటి నుంచి జీపీ కార్మికుల సమ్మె



తల్లాడలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వర్కర్లు

కొణిజర్ల: గురువారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయు జిల్లా నాయకుడు షేక్ లాల్ మియా పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రామనరసయ్యనగర్‌లో మంగళవారం రాష్ట్ర వ్యాప్త సమ్మెకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. నాయకులు రాంబాబు, శ్రీహరి, రామారావు, రామకృష్ణ, బాబు, పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలపరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావుకు అందజేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు, సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, వర్కర్స్ యూనియన్ జేఏసీ జిల్లా కన్వీనర్ నాగరాజు, మండల కార్యదర్శి సగుర్తి సంజీవరావు, నాగేశ్వరరావు, శ్రీను, రవి, శ్రీనివాసరావు, రాంబాబు, ప్రభాకర్, కృష్ణారావు, ప్రసాద్, చంటి, పాల్గొన్నారు.

తల్లాడ: మండలకేంద్రంలో జీపీ కార్మికుల సమ్మె వాల్ పోస్టర్లను పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ల జేఏసీ ఆధ్వర్యంలో ఆవిష్కరించి ఎంపీడీఓ రవీంద్ర రెడ్డి, ఎంపీఓ కే.శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. జిల్లా మల్టీ పర్పస్ వర్కర్ల అధ్యక్షులు దాసరి చెన్నారావు గౌడ్, మండలాధ్యక్షుడు ఇమ్మడి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి బొగ్గుల కృష్ణారెడ్డి, చెన్నయ్య, చాంద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న కమల్‌రాజు

ముదిగొండ: మండలంలోని వల్లాపురంలో సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు శంకుస్థాపన చేశారు. అనంతరం వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి చేరిన వారికి కమల్‌రాజు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, రైతు సమితి మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి గడ్డం వెంకట్‌గౌడ్, నాయకులు ఎర్ర వెంకన్న, మీగడ శ్రీనివాస్‌యాదవ్, తుపాకుల యలగొండస్వామి, తోట ధర్మ, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్సే..



భట్టి విక్రమార్కను సత్కరిస్తున్న నాయకులు

ముదిగొండ: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఎల్ఎస్‌సీఎస్ డైరెక్టర్ వనం ప్రదీప్‌చక్రవర్తి, ఉదయ్‌భాస్కర్ అన్నారు. భట్టి విక్రమార్క పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం భట్టిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాక వెంకటేశ్వరరెడ్డి, ఇలవల వీరారెడ్డి, ఉదయ్, శ్రీనివాస రెడ్డి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సేవాగుణం మహోన్నతమైంది



వైకుంఠరథాన్ని అందజేస్తున్న రాజేంద్రప్రసాద్

చింతకాని: సేవాగుణం మహోన్నతమైనదని వీవీసీ, వీవీఆర్ ట్రస్ట్ చైర్మన్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో వంకాయలపాటి రామయ్య, వంకాయలపాటి వీరయ్య చౌదరి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, ట్రస్ట్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ రక్షిత మంచినీటి ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేశారు. గ్రామ పంచాయతీకి ఏసీ శవపేటిక, వైకుంఠరథాన్ని ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు వంకాయలపాటి ద్రౌపతి, సర్పంచ్ ఆలస్యం నాగమణి, ఉపసర్పంచ్ యరదేశి వినోద, ఎంపీటీసీ మునుకుంట్ల నాగరత్నం పాల్గొన్నారు.

ప్రజల్ని వేధించడం మానుకోండి..



మాట్లాడుతున్న ముష్వా విజయబాబు, పక్కన కొండూరు సుధాకర్, నాయకులు

సత్తుపల్లి: బీజేపీ, బీఆర్ఎస్ కలిసి మైనార్టీలను, దళితులను అక్రమ కేసులతో వేధిస్తున్నారని, బీఆర్ఎస్‌కు ఫ్రెండ్లీ పోలీస్‌శాఖగా మారిందని ఇప్పటికైనా ప్రజల్ని వేధించడం మానుకోవాలని డీసీసీబీ మాజీ చైర్మన్ ముష్వా విజయబాబు, కొండూరు సుధాకర్‌లు మండిపడ్డారు. మంగళవారం సత్తుపల్లిలోని కొండూరు సుధాకర్ నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలో రామచంద్రాపురంలో వ్యవసాయదారి కొట్లాటను ఎస్సీ, ఎస్టీ కేసుగా మార్చి 32 మంది ముస్లింలపై అక్రమ కేసులు బనాయించారన్నారు. లంకపల్లి సొసైటీలో అన్యాయంగా చేపల చెరువులో మందు కలిపి చంపేశారని, యాతాలకుంటలో ఫ్లెక్సీ వివాదంలో పోలీసులు అక్రమంగా పిలిపిస్తున్నారని.. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, ఉడతనేని అప్పారావు, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మందపాటి పద్మజ్యోతి రెడ్డి, కాలినేని రాజేష్, కొత్తూరు కోటేశ్వరరావు, ఇరపా కృష్ణారావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే ధ్యేయం



మాట్లాడుతున్న బాణోతు విజయాబాయి

కారేపల్లి: సర్వే ఆధారంగానే, వైరా కాంగ్రెస్ టికెట్ ఉంటుందని, ఎవరికి టికెట్ ఇచ్చినా కాంగ్రెస్ గెలిపే ధ్యేయంగా ఎలాంటి విభేదాలు లేకుండా పని చేస్తామని నియోజక వర్గ కాంగ్రెస్ నాయకురాలు బాణోతు విజయాబాయి అన్నారు. మంగళవారం కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్స్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండలాధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, నాయకులు సురేందర్ మనియార్, తదితర నాయకులతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, ఎంపీటీసీ ఆలోతు ఈశ్వరీనందరాజ్, మల్లేల నాగేశ్వరరావు, సర్పంచ్ అజ్మీర నరేష్, గుగులోతు శ్రీను, మాన్‌సింగ్, హేమ్లానాయక్, మద్దెబోయిన మల్లేష్, మంగీలాల్, గుంపిడి నాగేశ్వరరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి 'జనగర్జన' సంకేతం

వైరా: ఈనెల 2న జరిగిన జనగర్జనసభకు నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పీసీసీ రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు ధరావత్ రామ్మూర్తి నాయక్ ప్రకటించారు. మంగళవారం వైరాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతున్నదనే దానికి సభ విజయవంతమే సంకేతమన్నారు. సంతోష్, నంద్రు నాగరాజు, వీరబాబు, రంగారావు, రామారావు, పుల్లయ్య, విశ్వనాథం, నాగేశ్వరరావు, భాస్కర్, కిరణ్, రత్తయ్య , వినోద్ పాల్గొన్నారు,



మాట్లాడుతున్న రామ్మూర్తి నాయక్

గ్రామ దేవతలకు బోనాలు



బోనాలతో వెళ్తున్న మహిళలు

ఏన్కూరు: మండల పరిధిలోని తూతకలింగన్నపేటలో బోనాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బిందెలతో నీళ్లు తీసుకొని గ్రామదేవతలకు జలాభిషేకాలు చేశారు. బోనాలు ఎత్తుకొని మేళతాళాల నడుమ ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.